క్లుప్తంగా

రోడ్డుపైనే ఇసుకరాశి



మాధారం అటవీప్రాంతంలోని ఆర్అండ్‌బీ రోడ్డుపై ఉన్న ఇసుక రాశి

ములకలపల్లి: పాల్వంచ–మందలపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు మీద ఇసుక రాశులు తారసపడ్డాయి. మాధారం అటవీ ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని లారీలోడు ఇసుక నిల్వ ఉంది. అర్ధరాత్రి వేళ అక్రమంగా తరలిస్తున్న లారీలోని ఇసుకను, ఈ ప్రదేశంలో కిందకు వదిలేసి వెళ్లిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. కాగా రోడ్డుపై ఉన్న ఇసుకను తరలించడంపై సంబంధిత శాఖ అధికారులెవరూ దృష్టి సారించకపోవడం గమనార్హం.

కరపత్రాల ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దళిత సంక్షేమ సంఘం, తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌లు ఏప్రిల్ మాసంలో జన్మించారని, ఈ ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు గురజాల వెంకటేశ్వర్లు, సీనియర్ దళిత నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, ఇస్సంపల్లి ముత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, కొండిశెట్టి కృష్ణమూర్తి, మామిడి పుల్లారావు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీకొని వ్యక్తికి గాయాలు

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం ఇసుక క్వారీలో రెండు లారీలు ఢీకొనడంతో వ్యక్తికి సోమవారం గాయాలయ్యాయి. ఓ ఇసుక లారీ ముందు వెళ్తున్న లారీని వేగంగా ఢీకొనడంతో డ్రైవర్ రవీంద ర్‌కు గాయాలై ఎడమ కాలికి తీవ్రగాయమవగా.. మణుగూరు 100 పడకల ఆస్పత్రికి తరలించి చికిత్సలందించారు. మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆస్పత్రికి తరలించి చికిత్సలందిస్తున్నారు.

దాతల వితరణ



బాధిత కుటుంబాలకు వితరణ అందించిన యూటీఎం సంస్థ బాధ్యులు స్టివెన్ దొర

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని దురదపాడు పంచాయతీ పొలగుంపు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఇళ్లు దగ్ధమైన బాధిత కుటుంబాలకు సోమవారం పలువురు దాతలు వేర్వేరుగా వితరణలు అందించారు. యునైటెడ్ ట్రైబల్ మినిస్ట్రీ(యూటీఎం) సంస్థ బాధ్యులు పాయం స్టివెన్ దొర ఆధ్వర్యంలో బాధిత నాలుగు కుటుంబాలకు ఐదు క్వింటాళ్ల బియ్యం, నిత్యావసరాలతోపాటు పలు రకాల కూరగాయలు అందించారు. అలాగే లయన్స్ క్లబ్ బాధ్యులు శీమకుర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో బాధితులకు దుస్తువులు, దుప్పట్లు, వంట గిన్నెలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకుడు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలకు అన్నదానం చేశారు.

అయ్యప్ప పూజ

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలో శబరిబల్లై అయ్యప్ప జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీవీ వేణుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

'పర్యవేక్షణ లోపంతోనే కూలిన పిల్లర్'

ములకలపల్లి: అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ అలసత్వం వల్లే సీతారామ ప్రాజెక్ట్ సూపర్ పాసేజ్ పిల్లర్ కూలిపోయిందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం ఆరోపించారు. నేలవాలిన పిల్లర్‌ను మాస్‌లైన్ జిల్లా కమిటీ బృందం సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించి, వివరాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నాసిరకమైన పనుల వల్లే పిల్లర్ నేలమట్టమైందని, సంబంధితశాఖ అధికారుల సహకారంతోనే ఇష్టారీతిన పనులు చేశారని అన్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నూపా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యుడు కల్లూరి కిషోర్, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ ఉన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



కరకగూడెం: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చర్ల: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అశ్వారావుపేటరూరల్: మామిళ్లవారిగూడెంలో నివాళులర్పిస్తున్న యువకులు

రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి, అంజలి ఘటించారు. కేక్‌లను కట్ చేసి పంపిణీ చేశారు. వక్తలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజలందరి సంక్షేమం కోసం పోరాడిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. విద్యావేత్తగా, సంఘ సంస్కర్తగా, మేధావిగా ప్రజలకు ఆయన అందించిన సేవలు ఎన్నటికి మరువలేనివని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న అంబేద్కర్ సేవా సమితి సభ్యులు



అన్నపురెడ్డిపల్లిలో జయంతి ఉత్సవాలు..



మణుగూరురూరల్: అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న సీఐ సతీష్‌కుమార్



మణుగూరురూరల్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు



భద్రాచలంఅర్బన్: కేక్ కట్ చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అధికారులు



ములకలపల్లి: జగన్నాథపురంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



గుండాల: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



అశ్వారావుపేటరూరల్: కొత్తూరు గ్రామంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుమ్ముగూడెం: పోలీస్‌స్టేషన్ ఆవరణలో జయంతి వేడుకలు



బూర్గంపాడు: సారపాకలో అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



మణుగూరురూరల్: నివాళులర్పిస్తున్న ఏరియా జీఎం రాంచందర్, ఉద్యోగులు



భద్రాచలంఅర్బన్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తూ..



చండ్రుగొండ: మాలమహానాడు ఆధ్వర్యంలో ర్యాలీ..

భూభారతి చట్టం రైతులకు వరం

మణుగూరురూరల్: భూమి నమ్ముకుని భూమి సమస్యలతో సతమతమవుతున్న రైతులకు, ప్రజలకు భూభారతి చట్టం ఓ వరంలాంటిదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గుట్టమల్లారం రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డిచే భూభారతి చట్టం ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచించి మేధావుల సలహాల సూచనలతో భూభారతి చట్టానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు, ఏఈఓ రాహుల్, ఏఈఓలు కొమరం లక్ష్మణ్‌రావు, హారిక, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పట్టణ అధ్యక్షుడు శివసైదులు, శివాలయం గుడి ఆలయ కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పినపాక: మండల పరిధిలోని గడ్డిగూడెం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం వారికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందజేస్తుందన్నారు. రైతన్నల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దళారులను నమ్మకుండా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఎంపీడీఓ సునీల్ కుమార్, డీసీఎంఎస్ కోఆర్డినేటర్ రవి, ఏఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మానవతావాది వనజీవి రామయ్య



అభయాంజనేయ స్వామి పార్క్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే, గ్రీన్ భద్రాద్రి సభ్యులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్‌లో సోమవారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో జరిగిన వనజీవి రామయ్య సంతాప సభలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కలు నాటడమే పర్యావరణ పరిరక్షణగా భావించటమే కాక, తన జీవితం మొత్తం విత్తనాలు సేకరించటం, మొక్కలు నాటడానికే వినియోగించిన గొప్పవ్యక్తి పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య అన్నారు. అనంతరం రామయ్య స్మారకార్థం పార్కులో ఎమ్మెల్యే వెంకటరావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి సభ్యులు యేగి సూర్యనారాయణ, ఆకిశెట్టి ఉమా శంకర్ నాయుడు, పల్లింటి దేశప్ప, డాక్టర్ గోళ్ల భూపతి రావు, కృష్ణార్జున రావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, లాయర్ పామరాజు తిరుమలరావు, గంగాధర వీరయ్య పాల్గొన్నారు.

వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్: అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభమైన వారోత్సవాల పోస్టర్లను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సోమవారం స్థానికంగా ఉన్న తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ వారోత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక శాఖ ప్రధాన అగ్నిమాపకులు సాధిక్, సిబ్బంది పాల్గొన్నారు.

పినపాక: వేసవికాలంలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు అగ్నిమాపక కార్యాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు జరగనున్న వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, నిత్యం గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక ఎస్సై వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



పినపాక: అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలంఅర్బన్: వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

కంటివైద్య శిబిరం



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ములకలపల్లి: పుష్పాల ఇందిరమ్మ తొలివర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఈశిబిరంలో 200 మందిని పరీక్షించి, వైద్య చికిత్సలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కుటుంబ సభ్యులైన ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, వెంకన్న, చందర్‌రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ములకలపల్లి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాడియం దినేష్ కుటుంబానికి దమ్మపేట మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ఆర్థిక సాయం చేశారు. దినేష్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌లో మృతి చెందిన విషయం విదితమే. దినేష్‌కు నలుగురు పిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పైడి వెంకటేశ్వరరావు సోమవారం బాధిత కుటుంబానికి రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం వితరణగా అందజేశారు. కుంజా రవి, తాటి ప్రవీణ్, అంజుం, గడ్డం ఉదయ్‌కుమార్, గుంట్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

దమ్మపేట: మండలంలోని గండుగులపల్లి నివాసంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావును పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం కలిశారు. చర్ల కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ శివరామరాజు తదితరులు మంత్రిని కలవగా ఆయనను సత్కరించి పలు అంశాలపై మాట్లాడారు. దమ్మపేట మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

అశ్వాపురం: మండల పరిధిలోని బట్టీలగుంపు గ్రామ పంచాయతీలోని బట్టా మల్లయ్య గుంపు గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించగా.. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బట్టా విజయగాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, మాజీ సర్పంచ్ బట్టా సత్యనారాయణ, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయం

దమ్మపేట: అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తూనే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. మండలంలో సోమవారం పర్యటించిన ఎమ్మెల్యే తొలుత గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి రాజ్యాంగ నిర్మాత సేవలను కొనియాడారు. అనంతరం మొండివర్రె, నాచారం, గణేష్‌పాడు, మొద్దులగూడెం, ముష్టిబండ, వడ్లగూడెం, మందలపల్లి, దమ్మపేట, లచ్చాపురం, పట్వారిగూడెం, బాలరాజుగూడెంల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు స్థానికులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించడమే కాక పట్వారిగూడెంలో రేషన్ బియ్యం లబ్ధిదారుడైన కనకం నరేష్ ఇంట్లో భోజనం చేశారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వాసం రాణి, ఎంపీడీఓ రవీంద్రారెడ్డి, ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్‌తో పాటు ఏసుమణి, రావు గంగాధర రావు, చిన్నశెట్టి యుగంధర్, దొడ్డా భాస్కరరావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, ఎర్రగొర్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దమ్మపేట: పట్వారిగూడెంలోని రేషన్‌బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే జారే

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

అశ్వారావుపేటరూరల్: అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మండలంలోని పాలగుంపు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన గిరిజనుల ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా తాత్కాలిక అవసరాల కోసం బాధితులకు తక్షణ సాయాన్ని అందించి, చిన్న జీయర్ స్వామి ట్రస్టు ద్వారా దుస్తువులు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇళ్లు కాలిపోయిన నాలుగు కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేసి, అన్ని సౌకర్యాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, ఫణి పాల్గొన్నారు.

ఎస్‌ఐలుగా బాధ్యతలు స్వీకరణ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం టౌన్ ఎస్ఐ–1 గా సోమవారం గంజి స్వప్న బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జిల్లాలో జరిగిన బదిలీల్లో భాగంగా కొత్తగూడెం వీఆర్‌లో స్వప్నను భద్రాచలం టౌన్ ఎస్ఐ–1 గా బదిలీ చేయగా, ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న ఎస్ఐ విజయలక్ష్మిని కొత్తగూడెం వీఆర్‌కు బదిలీ చేస్తూ మూడు రోజుల క్రితం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాలు జారీ చేశారు. కాగా, భద్రాచలం ఎస్‌హెచ్‌ఓ స్థానం ఖాళీగా ఉంది. ఈ స్థానంలో ఉన్న సీఐ బర్పాటి రమేష్ లంచం తీసుకున్న ఉదంతంలో పట్టుబడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ పోస్ట్ ఎవరిని వరిస్తుందనేది ఉత్కంఠగా మారింది.

కరకగూడెం: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కరకగూడెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ టేకులపల్లికి బదిలీ అవ్వగా ఆయన స్థానంలో సోమవారం కరకగూడెం నూతన ఎస్సైగా పీవీ నాగేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడటం తన ప్రధాన లక్ష్యమని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి, నేరాలను నియంత్రించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.



బాధ్యతలు చేపడుతున్న ఎస్సై నాగేశ్వరరావు

ఆకట్టుకునేలా పూలబాట!



పసుపు వర్ణం పూలతో రోడ్డు వెంబడి చెట్లు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని బచ్చువారిగూడెం–గుమ్మడవల్లి మార్గంలో చిబ్బొడిగుంపు గ్రామం వద్ద వేలేరుపాడు వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్లు పచ్చని ఆకులు, పసుపు వర్ణం పూలతో ఆకట్టుకునేలా ఉన్నాయి. దీంతో ఈ మార్గం పూల బాటగా మారి ఆహ్లాదపరుస్తోంది. ఈ దృశ్యాన్ని సోమవారం 'సాక్షి' కెమెరాలో క్లిక్ మనిపించింది.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
జి. శ్రీనివాస్, ACM - 70754 60585 లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకుబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -9000327175. టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి Land Line : 08742-282823 / 24
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
యస్.రవిబాబు - 99516 02914
ఎన్. జయరాజు - 9652868642
కె. మధు - 97059 44416